జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాపాలన

NEWS IS RIGHT

Published From Visakhapatnam Vijayawada Hyderabad

https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన దినపత్రికలో
పుట్టినరోజు / ఉద్యోగ బదిలీ శుభాకాంక్షలు రూ. 500
కోర్టు నోటీసులు / పబ్లిక్/ కంపెనీస్ నోటీసులు రూ. 600
Contact : 8886022523, 9000621111, 9948725373

సంపుటి 18 సంచిక 308 | విశాఖపట్నం | జూన్ 30 మంగళవారం 2026 | 8 పేజీలు | వెల : 5.00



ప్రకృతి సాగుతో.. పంటలు పండిద్దాం

- మన భూమిని, ఆరోగ్యాన్ని కాపాడుకుందాం
- అన్నదాతలకు సీఎం చంద్రబాబు పిలుపు
- అన్నదాత సుఖీభవతో అందగా ఉంటామని హామీ

ప్రకృతి సాగుతో పంటలు పండించి మన భూమిని, మన ఆరోగ్యాన్ని విషతుల్యం కాకుండా కాపాడుకుందామని సీఎం చంద్రబాబు పిలుపు ఇచ్చారు. వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు కూటమి ప్రభుత్వం ఎప్పుడూ చొరవ తీసుకుంటుందని రైతులకు హామీ ఇచ్చారు. ఏరువాక పున్నమి సందర్భంగా దేశానికి అన్నం పెడుతున్న రైతులకు శుభాకాంక్షలు తెలిపారు. జ్యేష్ఠ శుద్ధ పౌర్ణమి నాడు రైతన్నలు భూమిని, పశు సంపదను పూజించి ప్రకృతితో అనుసంధానం అయ్యే కార్యక్రమం ఏరువాక అని గుర్తు చేశారు. పాడి పంటలతో రైతన్నల ఇళ్లలో వెలుగులు నిండాలని ప్రార్థిస్తున్నానని పేర్కొన్నారు. ప్రకృతిని పూజించే గడ్డపై పుట్టిన మనం ఆ సంప్రదాయాలను పాటిద్దామని ప్రజలకు పిలుపునిచ్చారు.

రైతులకు అండగా..

అందులో భాగంగానే అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ నిధులు జమ చేసి.. వారికి అండగా నిలిచామని స్పష్టం చేశారు. ఎల్ నినో, అంతర్జాతీయ పరిస్థితుల కారణంగా తలెత్తే సవాళ్లను రైతన్నలు అధిగమించాలని కోరుకుంటున్నానని చెప్పారు. ప్రభుత్వ సూచనలు, సలహాలు పాటిస్తూ రైతన్నలు సాగుతో సిరులు పండించాలని ఆకాంక్షిస్తున్నానని సీఎం తెలిపారు.

డేటా డ్రివెన్ డెసిషన్ మేకింగ్ పై సమీక్ష

డేటా డ్రివెన్ డెసిషన్ మేకింగ్ పై చంద్రబాబు . సచివాలయంలోని ఆర్టీజీఎస్ కాన్ఫరెన్స్ హాల్లో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. డేటా ఆధారిత పాలన, నిర్ణయాలపై అధికారులతో సీఎం సమీక్షించారు. ప్రభుత్వ సేవల సామర్థ్యాన్ని పెంచే అంశాలపై అధికారులతో చర్చించారు. ఆర్టీజీఎస్ వ్యవస్థ పనితీరు, డేటా వినియోగంపై ఆయన అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా, అదనపు డీజీ ఇంటెలిజెన్స్ మహేశ్ చంద్ర లడ్హా, ఐటీ, ఆర్టీజీఎస్, జీఎస్ డబ్ల్యూఎస్ శాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్, వివిధ శాఖల ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ అధికారులు, విద్యుత్, విపత్తుల నిర్వహణ, ఆర్థిక, సమాచార శాఖల ఉన్నతాధికారులు, మంత్రి కొలుసు పార్థసారథి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ సమావేశానికి హాజరయ్యారు.

అమరావతి,ప్రజాపాలన ప్రతినిధి :

సాయి కృష్ణ లాకప్ డెత్ కేసులో కీలక పరిణామం..

విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి : సంచలనం సృష్టించిన సాయి కృష్ణ లాకప్ డెత్ కేసులో నిందితులుగా ఉన్న అశోక్, జంగం నాని సోమవారం పోలీసుల ఎదుట లొంగిపోయారు. వీరిద్దరూ అలోలో వచ్చి సూర్యారావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని సౌత్ జోన్ ఏసీపీ కార్యాలయంలో లొంగిపోయినట్టు తెలుస్తోంది. సాయి కృష్ణ లాకప్ డెత్ కేసులో అశోక్, జంగం నానిపై కేసులు నమోదయ్యాయి. ఘటన అనంతరం వీరిద్దరూ పరారీలో ఉండగా, తాజాగా పోలీసుల ఎదుట హాజరై లొంగిపోయారు. కేసుకు సంబంధించిన ఇతర అంశాలపై అధికారులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

సింగపూర్‌తో.. బాండింగ్

పెట్టుబడుల గ్రౌండింగ్ వేగవంతం

- ప్రత్యేక ఫోకస్ పెట్టిన ప్రభుత్వం
- సింగపూర్‌తో భాగస్వామ్యాన్ని బలోపేతం చేస్తాం
- సింగపూర్ కాన్సులేట్ జనరల్‌తో మంత్రి లోకేష్
- ఏపీలో 22 క్లస్టర్లను అభివృద్ధి చేస్తున్నామని వివరణ

అమరావతి,
ప్రజాపాలన ప్రతినిధి : పెట్టుబడుల గ్రౌండింగ్‌పై తమ ప్రభుత్వం దృష్టి సారించిందని ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. ఏపీలో 750 పరిశ్రమలు వివిధ దశల్లో ఉన్నాయని పేర్కొన్నారు. ప్రతి 15 రోజులకోసారి ఆయా ప్రాజెక్టుల పురోగతిపై సమీక్షిస్తున్నామని పేర్కొన్నారు. సింగపూర్ కాన్సులేట్ జనరల్ ఎడ్గర్ పాంగ్ తే చియాంగ్‌తో సోమవారం లోకేష్ భేటీ అయ్యారు. ఈ సమావేశంలో సింగపూర్‌తో ఏపీ భాగస్వామ్యం బలోపేతంపై చర్చించారు.

ఏపీలో 22 క్లస్టర్లను అభివృద్ధి చేస్తున్నాం

సింగపూర్‌తో ఏపీ భాగస్వామ్యం మరింత బలోపేతంపై ఇరువురి మధ్య చర్చ జరిగింది. భారత్ సింగపూర్ మధ్య సాంకేతికత, వాణిజ్యం, పెట్టుబడులు, సముద్ర సంబంధిత రంగాల్లో ద్వైపాక్షిక సహకారాన్ని ప్రోత్సహించడంలో ఎడ్గర్ పాంగ్ తే చియాంగ్ కీలక పాత్ర పోషించారని లోకేష్ ప్రశంసించారు. ఏపీలో అమలు చేస్తున్న స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, పెట్టుబడులకు గల అవకాశాలను వివరించారు. రాష్ట్రంలో 22 క్లస్టర్లను అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. గూగుల్, ఆర్సెలార్ మిట్టల్ వంటి కంపెనీలు ఏపీకి వచ్చాయని ప్రస్తావించారు. రాష్ట్రంలో గతేడాది కంటే జీఎస్టీ వసూళ్లలో వృద్ధి నమోదైందని వివరించారు.

సింగపూర్‌తో బలమైన భాగస్వామ్యాన్ని కోరుకుంటున్నాం

గతంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి పారదర్శక విధానంలో ముందుకు వెళ్తున్నామని మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. సింగపూర్‌తో బలమైన భాగస్వామ్యాన్ని కోరుకుంటున్నామని చెప్పారు. ఇటీవల సింగపూర్ అధ్యయన యాత్రకు ఏపీ ఉపాధ్యాయుల బృందం వెళ్లిన విషయాన్ని లోకేశ్ గుర్తుచేశారు. విద్యారంగంలోనూ అనేక విప్లవాత్మక సంస్కరణలు తీసుకువచ్చినట్లు వివరించారు. రమ్యా పర్యటన విశేషాలను పంచుకున్నారని లోకేష్ పేర్కొన్నారు.

పెట్టుబడుల ఆకర్షణలో ఏపీ ముందంజ : ఎడ్గర్ పాంగ్ తే చియాంగ్

పెట్టుబడుల ఆకర్షణలో ఏపీ ముందంజలో ఉందని సింగపూర్ కాన్సులేట్ జనరల్ ఎడ్గర్ పాంగ్ తే చియాంగ్ వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని ఈ సందర్భంగా ఆయన ప్రశంసించారు.

రాధాగాయత్రి తల్లిదండ్రులకు పూర్తి సహకారం అందిస్తాం: హోం మంత్రి అనిత

విశాఖపట్నం, ప్రజాపాలన ప్రతినిధి : ముస్సోరీలో అనుమానాస్పదస్థితిలో మృతిచెందిన టెకీ రాధాగాయత్రి తల్లిదండ్రులు సోమవారం హోం మంత్రి అనితను కలిశారు. కూతురి మరణం, అల్లుడు శ్రీచరణ్ ప్రవర్తనపై అనుమానాలను హోం మంత్రికి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం సహకారం కావాలని రాధాగాయత్రి తల్లిదండ్రులు సుధాకర్, సత్యవతి కోరారు. ఇప్పటికే అక్కడి పోలీసులతో జాన్‌ఛార్జి జాయింట్ సీపీ మాట్లాడి కేసుపై వివరాలను తీసుకున్నారని ఈ సందర్భంగా హోం మంత్రి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి సహాయ సహకారాలు అందిస్తామని రాధాగాయత్రి తల్లిదండ్రులకు అనిత భరోసా ఇచ్చారు.

నిందితుడికి శిక్ష పడాలి: హోం మంత్రి

రాధాగాయత్రి కుటుంబ సభ్యులు తనను కలిశారని.. ఆ తల్లిదండ్రుల బాధ వర్ణనాతీతమని హోం మంత్రి అన్నారు. రాధాగాయత్రి మరణంపై సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా దృష్టి సారించారని తెలిపారు. ఉత్తరాఖండ్ డీజీపీతో మాట్లాడమని ఏపీ డీజీపీకి చెప్పారన్నారు. రాధాగాయత్రి మృతిపై కుటుంబసభ్యులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారన్నారు. ఆమె మరణం వెనుకున్న రహస్యం బయటపడాలని.. నిందితుడికి కఠిన శిక్ష పడాలని అన్నారు. రాధాగాయత్రి తల్లిదండ్రులకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని హోం మంత్రి అనిత స్పష్టం చేశారు.

మాకు ధైర్యం కలిగింది: రాధాగాయత్రి పేరెంట్స్

హోం మంత్రిని కలిసిన అనంతరం రాధాగాయత్రి తల్లిదండ్రులు మీడియాతో మాట్లాడుతూ.. 'మా బాధను హోం మంత్రి అనితతో చెప్పుకున్నాం. రాష్ట్ర ప్రభుత్వం నుంచి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హోం మంత్రి భరోసా ఇచ్చారు. హోం మంత్రి భరోసాతో మాకు ధైర్యం కలిగింది. రాధాగాయత్రి మృతి విషయంలో మాకు న్యాయం చేయాలి. శ్రీచరణ్ ఒకచోట ఉండకుండా పరిగెడుతున్నాడు' అంటూ గాయత్రి తల్లిదండ్రులు వెల్లడించారు.

నాణ్యమైన విద్యను అందరికీ చేరువ చేయడమే మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం: ఎంపీ శ్రీ భరత్

విశాఖపట్నం, ప్రజాపాలన ప్రతినిధి : ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి మరో ముందడుగు పడిందని విశాఖపట్నం ఎంపీ మతుకుమిల్లి శ్రీ భరత్ వ్యాఖ్యానించారు. ఎంపీ నిధుల ద్వారా సునీల్ శర్మ కాలనీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూ.40 లక్షల వ్యయంతో చేపట్టిన అదనపు తరగతి గదులు, మౌలిక వసతుల అభివృద్ధి పనులు పూర్తయ్యాయని పేర్కొన్నారు.

ఈ నిధులతో పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణంతో పాటు భవనాలకు పెయింటింగ్, గ్రిల్స్ ఏర్పాటు, విద్యుత్ సౌకర్యాల మెరుగుదల, పాఠశాల మైదానం లెవెలింగ్ వంటి పనులు చేపట్టామని తెలిపారు. . దీంతో విద్యార్థులకు మరింత సౌకర్యవంతమైన, ఆహ్లాదకరమైన విద్యా వాతావరణం అందుబాటులోకి వచ్చిందని చెప్పుకొచ్చారు.

తల్లిదండ్రుల్లో విశ్వాసం పెరుగుతోంది..

పాఠశాల అభివృద్ధి పనుల ఫలితంగా ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రుల్లో విశ్వాసం పెరుగుతోందని ఎంపీ శ్రీ భరత్ పేర్కొన్నారు. గత విద్యా సంవత్సరంతో పోలిస్తే ఈ ఏడాది సుమారు 80 మంది కొత్త విద్యార్థులు ఈ పాఠశాలలో చేరడం విశేషంగా నిలిచిందని వ్యాఖ్యానించారు. ఇది ప్రభుత్వ విద్యా వ్యవస్థపై పెరుగుతున్న నమ్మకానికి నిదర్శనమని తెలిపారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పిలుపు మేరకు ప్రభుత్వ పాఠశాలలను ఐలోపేతం చేసే కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని వివరించారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వ పాఠశాలలే మొదటి ఎంపికగా మారేలా విద్యా ప్రమాణాలను పెంచేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు.

విద్యార్థుల భవిష్యత్తును ఐలోపేతం చేసే దిశగా చర్యలు..

నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన మౌలిక వసతులు కల్పించడం ద్వారా విద్యార్థుల భవిష్యత్తును ఐలోపేతం చేయాలనే లక్ష్యంతో తమ ప్రభుత్వం పనిచేస్తోందని ఎంపీ శ్రీ భరత్ వ్యాఖ్యానించారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలను అధునిక సదుపాయాలతో తీర్చిదిద్దడం, నాణ్యమైన విద్యను అందరికీ చేరువ చేయడం తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. విశాఖలో జరిగిన ఈ అభివృద్ధి పనులు ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలను మార్చడమే కాకుండా, ప్రభుత్వ విద్యా వ్యవస్థపై ప్రజల్లో మరింత విశ్వాసాన్ని పెంచుతున్నాయని ఎంపీ శ్రీభరత్ పేర్కొన్నారు.

జగన్ హయాంలో ప్రైవేట్ స్థలాన్ని ప్రభుత్వ భూమిగా మార్చారు: అశోక్ గజపతిరాజు

విజయనగరం, ప్రజాపాలన ప్రతినిధి : విజయనగరంలో వైసీపీ కార్యాలయ నిర్మాణానికి సంబంధించిన భూవివాదం మరోసారి చర్చనీయాంశంగా మారింది. ఈ వ్యవహారంపై గోవా గవర్నర్ పూసపాటి అశోక్ గజపతిరాజు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. జగన్ హయాంలో చట్టాన్ని తమకు అనుకూలంగా మార్చుకున్నారని ఆరోపించారు. తమ కుటుంబానికి సంబంధించిన భూమి రికార్డులను తారుమారు చేసి, ప్రైవేట్ స్థలాన్ని ప్రభుత్వ భూమిగా చూపించే ప్రయత్నం చేశారని అన్నారు. ఈ అంశంపై తమకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. 'మా స్థలానికి సంబంధించిన రికార్డులను మార్చేశారు. అసలు ప్రైవేట్ భూమిని ప్రభుత్వ భూమిగా ఎలా మార్చగలిగారు?' అని అశోక్ గజపతిరాజు ప్రశ్నించారు. ఈ వివాదంలో అసలు సమస్యను పక్కదారి పట్టించే విధంగా కొన్నివర్గాలు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని తాము ఎప్పటి నుంచో కోరుతున్నామని, సంబంధిత అధికారులకు ఇప్పటికే ఫిర్యాదులు కూడా చేశామని తెలిపారు. అయితే ఫిర్యాదులపై చర్యలు తీసుకోవడంలో జాప్యం జరుగుతోందని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంలో తమకు న్యాయం జరగాలని, భూ రికార్డులపై పూర్తిస్థాయి విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. చట్టబద్ధమైన హక్కులను కాపాడేందుకు అవసరమైన అన్నిమార్గాల్లో పోరాటం కొనసాగిస్తామని అశోక్ గజపతిరాజు స్పష్టం చేశారు.